“నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను, మీరు కాదంటే యిక్కడే సిటీబస్సుకిందపడి చచ్చిపోతాను.”అనుంటే ఆమె ఆశ్చర్యపోయినా కంగారుపడేదికాదు.కానీ ఇదేమిటి?

# బోర్

ఎం.పి.ఆర్.రాధాకృష్ణ



“నమస్కారమండీ....”

తృళ్ళిపడినట్లయి....ఆ నమస్కార బాణం వచ్చినవైపు చూసింది అరుణ!

అమాయకంగా....తనవైపే చూస్తున్నాడతను.

ఎవరితను ?

ఎక్కడో చూసినట్లుంది.... ఆఁ అవును,... రోజూ బస్‌స్టాప్ దగ్గర, రెండుమూడు సార్లు సినిమా హాలులో....

కనిపించాడు, నిజమే !

‘మరిప్పుడీ.... నమస్కారమేమిటి ?’

“నమస్కారమండీ ....” మళ్ళీ అన్నాడతను, ఎంతో బుద్ధిగా !

అరుణ ... తడబడింది....

తిరిగి నమస్కారమనడాని క్కూడా నోరు పెగల్లేదు.

ఆమె ఇరకాటాన్ని గమనించినట్లు.... అతనే అన్నాడు: “మీరు నన్ను క్షమించాలి.... ఇలా నడివీధిలో పలకరిస్తున్నందుకు ! నేనెవరినో మీకు తెలియకపోవచ్చు కానీ మీరు నాకు బాగా తెల్సు ! అందునా. పని నాది అందుకని మిమ్మల్ని డిస్టర్బ్ చేయక తప్పలేదు....” అన్నాడతను.... తూచి, తూచి మాట్లాడుతున్నట్లు !

మనిషిచూస్తే.... అమాయకంగా ఉన్నాడు.

మాట తీరులో.... ఎక్కడా పొల్లు లేదు.

చూడబోతే.... పాపం.... మర్యాదస్థుల్లానే ఉన్నాడు.

పైగా.... అమాయకంగా కూడా ఉన్నాడు.... !

“చెప్పండి....” అంది, మెల్లగా గొంతు పెగల్చుకొని.

అతను.... చుట్టూ చూశాడు. రెండు మూడు సార్లుగుటకలు మింగి.... చివరకు తెగించినట్లు ముఖంపెట్టి, నెమ్మదిగా అన్నాడు:

“అదే .... మీరు నాకు మొత్తం ముప్పైనాలుగు రూపాయల, అరవై అయిదు పైసలు బాకీపడ్డారు. అవి తీర్చేస్తారేమోననీ....” అంటూ నీళ్ళు నమిలాడు!

అరుణ.... నిర్ఘాంతపోయింది.

“నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను.... మీరు కాదంటే యిక్కడే సిటీబస్సుకిందక్కి దూకేసి చచ్చిపోతాను....” అని అత

నసుంటే .... ఆమె ఆశ్చర్యపోయినా, అంత కంగారుపడి వుండేది కాదు!

కానీ ....ఇదేమిటి?

తనేమిటి? అతనికి బాకీ ఏమిటి?

కొంపదీసి పిచ్చాసుపత్రినుంచి పారిపోయిగాని రాలేదుకదా.... ఈ మానవుడు అనుకుంది!

"అప్పేలేదండీ:" అన్నాడతను. ఆమె వైపే చూస్తూ ఆమె మనసులోని మాట గ్రహించినట్లు!

అరుణ.... తన తడబాటును అణచుకోలేకపోయింది.

అతను పల్చగా నవ్వాడు.... "క్షమించాలి. మిమ్మల్ని అనవసరంగా కంగారు పెట్టేస్తున్నాను. మీరు నాకెందుకు బాకీ పడ్డారో వివరాలు చెప్పమంటే చెప్తాను. లేదా.... నా అప్పు తీర్చేస్తే, నా దారిన నేను పోతాను...." అన్నాడు.

"మీ వరస నాకేం అర్థం కావడంలేదు. నేను మీకు బాకీ ఏమిటి? మీకేమయినా మతిపోలేదు కదా...." అరుణ తీక్షణంగా అంది!

మతిపోలేదన్నట్లు అతను తల అడ్డంగా ఆడించాడు.... "అంటే మీరు వివరాలు కోరుతున్నారన్నమాట.సరే చెప్తాను...." అని క్షణం ఆగి.... చిన్నగా నిట్టూర్చి.... ఆకాశంపైకొకసారి, నేలమీదికి మరోసారి దృష్టి సారించి, గొంతు సవరించుకొని అన్నాడు.

"మీరు గత పదిహేనురోజుల్లో జగదాంబలో రెండు, లీలామహల్లో ఒకటి, సంగమ్‌లో మరొకటి సినిమాలుచూశారు. నాకు స్వతహాగా సినిమాలు చూసే అలవాటు లేదు. కానీ.... మీరు వెళ్తున్నారని. నేనూ వెళ్ళాను. మీరు గోల్డ్‌స్పాట్ తాగితే నేనూ గోల్డ్‌స్పాటే తాగాను. మీరు ఐస్‌క్రీం తిన్నపుడు నేనూ ఐస్‌క్రీం కొనుక్కు తిన్నాను. మీరు పూర్ణా మార్కెటు జంక్షను దగ్గర ముష్టాడికి పదిపైసలువేస్తే....నేనూ వేశాను. ఇలా చాలా వున్నాయి. అంతా కలిపి మొత్తం ముప్పైనాలుగు రూపాయల అరవై అయిదు పైసలయాయి" అని లెక్కలు తేల్చిచెప్పి .... చేతులు దులుపుకొని, నిశ్చింతగా నిట్టూర్చి, ఆమె వైపు సాభిప్రాయంగా చూశాడు.... "ఇప్పుడేమంటారు...." అన్నట్లు!

అతను చెప్పిన కారణాలు వినగానే.... అరుణకు మతిపోయినట్లయింది!

"మిమ్మల్ని సినిమాలు చూడమని.... ఐస్‌క్రీం తినమని నేను అడగలేదు. అసలు మీరెవరో కూడా నాకు తెలీదు. అందుకని.... నేను మీకెలా బాకీపడ్డాను...." అంది, చిరాగ్గా!


వెలువడినవి

ప్రసిద్ధ నవలా రచయిత్రి ఆర్. సంధ్యాదేవి

'సంసార స్వప్నం' రు. 15-00

బద్దెపూడి సుధారాణి 'శిశిర' రు. 12-00

తారాశంకర బెనర్జీ 'మన్వంతరం' రు. 19-50

పుస్తకాల ధర M. O. పంపినవారికి 25 పైసలు పోస్టేజికి V. P. పంపుతాము.

క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరంవీధి, విజయవాడ 2

రూపానికి రూపం-గుణానికి గుణం!




ఫిలిప్స్ వేలియంట్ 4 బ్యాండ్లు

• పుల్ ఫాయిల్ ప్రింటెడ్ గ్రిల్

• స్లైడ్ కంట్రోల్స్

• క్రోమ్ పుష్ బటన్లు

• మంత్రంగా కరెంటుకు మార్చుకోవచ్చు

రూ. 615

ఆడియోవిజన్, ప్రకాశం రోడ్. విజయవాడ—2. ఫోన్ : 76369. Ganesh

Estd: 1970 Phone: 1843

B.A ; B.Com
[Osmania University One sitting]

M.A ; M.Com
[Utkal University One sitting]

B.A ; B.Com
[Andhra University Entrance]

M. S. RAJU M.A (Lit) B.Sc
CORRESPONDENT.

RAJU TUTORIALS

OPP: FISH MARKET. NELLORE.A.P.

తారల ఫొటోలు

శ్రీదేవి., జయసుధ., జయప్రద., జయమాలిని, సుజాత., మాధవి., ప్రభ., కవిత., ఏయన్నార్, ఎన్టీఆర్., శోభన్‌బాబు., కృష్ణ., కృష్ణంరాజు, మోహన్‌బాబు., కమలహాసన్., చిరంజీవి!

వీరిలో ఎవరి ఫొటో కావాలన్నా ఫొటోలకి 3 రూ॥లు ఎం.ఓ. చేయాలి....! ఫొటోలతోపాటు సినీతారల అడ్రసులున్న పుస్తకంకూడా పంపబడును!

ఎవరి ఫొటో కావాలో వ్రాయడం మరువకండి!

వై.వి.మూర్తి.



ప్రఖ్యాతి చెందిన!

ఖటావ్ మిల్లు వారి

★100% పాలియస్టర్ చీరలు..

★ఫుల్‌వాయిల్, అఫ్ వాయిల్ చీరలు

★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు

★డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు

★స్కూలుయూనిఫారంలు ...పరుగెలకు

విజయ షోరూమ్

గవర్నరుపేట విజయవాడ-2.



నూతన యవ్వనం పొందండి!

సంతానవంతులు కండి!

చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!



హస్త ప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మ వ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం, షణ్ముఖి లాడ్జి నందు ఉదయం గం. 9 నుండి సాయంత్రం 6-30 వరకు క్యాంపు కలదు.

డా॥ డి. మార్కండేయులు,

ఆయుర్వేద భిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్,

పార్కు రోడ్డు. గుడివాడ-521 301.

ఫోన్స్ : 522 & 540

SHAH ADS


అతను చిన్నగా నవ్వాడు.... "అందుకే కదండీ ఈ బాధంతా! అయినా ఈ హస్కు దేనిగ్గాని.... బాకీ తీరుస్తారా, లేదా?" అన్నాడు.

"బాగానే ఉంది మీరేదో చేస్తే....దానికి నా బాధ్యతేముంది!"

"ఉంది. చెప్పమంటే చెప్తాను...."

"చెప్పండి...."

"నేను మిమ్మల్ని ప్రేమించాను...." క్షణం ఆగి.... ఆమెవైపు సాభిప్రాయంగా చూసి, ఆమె ఆశ్చర్యాన్ని గమనించనట్టే చెప్పుకుపోసాగాడు.... "నేను మిమ్మల్ని మనసారా ప్రేమించాను. మీ దృష్టిలో పడాలని....మీవెంటపడ్డాను. కానీ....మీరు నా ప్రేమని గుర్తించలేదు. కనీసం మీరు నా ఉనికినికూడా గమనించలేదు. ఒక్క రోజు, రెండు రోజులు కాదు.... పదిహేను రోజులు! ఏం లాభం.... ఇక నాకు ఒక్కటే దారి. అదేమిటంటే నా ప్రయత్నం నుంచి విరమించుకోవడం! బాధలు పడ్డాను. వాటిని దేముడు కూడా తీర్చలేడు. కానీ, నేను మీకోసం నష్టపోయిన డబ్బెంది చూశారూ....దాన్ని మీరు తీర్చగలరు. అనవసరంగా దేని మీదా ఇన్వెస్ట్ చేయడం నాకు యిష్టం వుండదు. కాబట్టి...." అంటూ ఆగి ఆమె వైపు చూశాడు.

"ఏడ్చినట్లుంది" అంది అరుణ కసిగా.

"ఫరవాలేదు! చెప్పండి నా బాకీ తీర్చేస్తారా! ఇప్పుడు అంత డబ్బు లేకపోతే బాధపడకండి! రేపిచ్చినా తీసుకుంటాను" అన్నాడతను.

"మీకుపిచ్చెక్కితే... పెదవాల్తేరుదగ్గర మెంటలాస్పత్రి ఉంది. తిక్క అయితే చెప్పండి....పక్కనే పోలీస్‌స్టేషనుంది." కోపంగా అంది అరుణ!

"సరే....మీ యిష్టం! నా బాకీ తీర్చకపోతే .... రుణపడిపోతారు, నాకు...." అన్నాడతను.... వీలయినంత అమాయకంగా ముఖం పెట్టి!

"చూడండి.... మిష్టర్...."

"సాగర్...." చటుక్కున చెప్పాడతను.

అరుణ వినిపించుకోలేదు.. "చూడండి మిష్టర్.... మీకు మతిస్థిమితంలేక ఏదేదో చేశారు. దానికి నా బాధ్యతలేదు. పైగా నేను మీకు బాకీ పడ్డానంటున్నారు. బాకీ తీర్చకపోతే రుణపడిపోతానంటున్నారు. ఇదంతా అర్థంలేని వాదన...."

"వాదన కాదు మేడమ్! చెప్పానుగా, నేను మిమ్మల్ని మనసారా ప్రేమించాను" చటుక్కున అన్నాడు. సాగర్!

అరుణ అనుకోకుండా సిగ్గుపడింది.


ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

6-11-81

దీపావళి సంచిక నుంచి

సుప్రసిద్ధ నవలా రచయిత

శ్రీ హరికిషన్

సంవేదనాత్మక, సంచలన నవల

'బలిహారం'

కొత్త సీరియల్ ప్రారంభం!

చదవండి చదివి ఆనందించండి!


'ఏమిటీ మనిషి....' అనుకుంది. నడి రోడ్డుమీద నిలబెట్టి, అమాయకంగా ముఖంపెట్టి 'నేను నిన్ను ప్రేమించాను' అంటున్నాడు. పైగా.... తను తిరిగి ప్రేమించనందుకు బాకీ తీర్చమంటున్నాడు.

'అమాయకుడా? ఫ్రాడా? లూజా?'

రోడ్డుమీద వెళ్తున్న వాళ్ళు ఆసక్తిగా చూస్తున్నారు ఆ యిద్దరి వైపు!

'ఛీ....పాడు....' అనుకుంది అరుణ!

అనుకుందేగాని.... అతన్నెలా వదల్చుకోవాలో అర్థం కాలేదు.

ఆమె యిరకాటాన్ని గ్రహించినట్లు అతనే అన్నాడు, "తొందరలేదు అరుణాదేవిగారూ! మీ బాకీ నింపాదిగా తీర్చవచ్చు. కానీ మీరొక విషయం గుర్తుంచుకోవాలి ఆలస్యం అయ్యేకొద్దీ అసలుమీద వడ్డీ పెరిగిపోతుంది. వీలైనంత తొందరగా నా బాకీ చెల్లు పెట్టేయడం మీకే మంచిది" అని నవ్వి "వెళ్తాను నేను-మళ్ళీ కలుద్దాం. గుడ్ బై సో లాంగ్" అని మిలిట్రీవాడు ఎబౌటర్న్ కొట్టినట్లు చటుక్కున వెనక్కి తిరిగి వడివడిగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళినవైపే క్షణం చూసి, చిన్నగా నవ్వుకుంది.

అరుణ ఇల్లుచేరేసరికి.... ఇల్లంతా సందడిగా ఉంది!

ఎదురుగా హాలులో లక్ష్మీపతి కూర్చొని ఉన్నాడు. అరుణను చూడగానే పలకరింపుగా నవ్వాడు.

"ఓహ్....బావగారా.. ఎప్పుడొచ్చారు? అక్క వచ్చిందా!" నవ్వుతూ అడిగింది అరుణ!

"ఆహా.... మీ అక్కే నన్ను లాక్కొచ్చింది...." అన్నాడు. లక్ష్మీపతి!

ఇంతలో లోపలి నుంచి సుశీల వచ్చింది!

"ఇంతఆలస్యమయిందేం.వచ్చినప్పటి నుంచి నీ కోసమే చూస్తున్నాను...." అంది సుశీల నవ్వుతూ!

"కొంచెం ఆలస్యమైంది....దార్లో..." అని ఆగిపోయింది....సందిగ్ధంగా!

"దారిలో ఏ రాకుమారుడో అడ్డగించి. ఎత్తుకుపోతానని వుంటాడు" అన్నాడు లక్ష్మీపతి!

"ఛీ... అదేం కాదు...."

"మరి....నువ్వే అటకాయించి వుంటావు" ఏ అమాయకుడినో పట్టుకొని

"ఛీ....పాడు...." అరుణ చిరాగ్గా అంది!

సుశీల నవ్వింది.... నవ్వి.... "మీ హాస్యాలు తర్వాత. ముందు దాన్ని కాస్త ఊపిరి పీల్చుకోనివ్వండి....ఇంకా ఇప్పుడే కాలేజినుంచి వచ్చింది." అంటూ భర్తను కోప్పడినట్లు హెచ్చరించింది.

"సరే! మధ్య నాకేంపోయింది. మీ చెల్లి యిలానే పెళ్ళి వద్దని భీష్మించుకూర్చుంటే.... ఎవడో ఓరోజు మత్తుమందు జల్లేసి ఎగరేసుకుపోతాడు." అన్నాడు లక్ష్మీపతి.... బట్టతలమీద మిగిలిన నాలుగు వెంట్రుకలను చేత్తో తడుముకుంటూ!

అరుణ బావగారిమీద చిరుకోపం ప్రదర్శించి....లోనికివెళ్ళి స్నానంచేసి బట్టలు మార్చుకొని.... హాలులోకి వచ్చేసరికి.. తల్లి లక్ష్మీపతితో మాట్లాడుతున్నది....

"అసలు పెళ్ళి చూపులకే వప్పుకోదు పెళ్ళే చేసుకోదట. దీనితో ఎలానో.... ఏమిటో.... అంతా అడుగుతున్నారు. అమ్మాయి పెళ్ళెపుడని. నాలుగురోజులింకా యిలానే వదిలేస్తే.... దీన్ని చేసుకోవడానికి ఎవరొస్తారు. బాబూ...." అందావిడ!

"ఫరవాలేదండీ! అంతగా ఎవరూ రాకపోతే.... నేనే చేసేసుకుంటాను...." అన్నాడు లక్ష్మీపతి. అరుణవైపు క్రీగంట చూస్తూ!

"ఛీ.... సిగ్గులేకపోతేసరి...." అంది అరుణ ఉడుక్కుంటున్నట్లు!

"సిగ్గెందుకు మరదలు పిల్లా! నాకేం తక్కువ. నెమిలిఫించం ఒక్కటే తక్కువ గాని.... శ్రీకృష్ణుడిలా ఉంటాను...." అన్నాడు లక్ష్మీపతి!

బావా మరదళ్ళను వాళ్ళ వాదనకు వదిలేసి.... నవ్వుకుంటూ లోనికి వెళ్ళిపోయింది అరుణ అమ్మగారు!

"శ్రీకృష్ణుడా...." అని పగలబడి నవ్వి.... "అక్కా! బావగారు కృష్ణుడటే- బట్టతలకి నెమిలిఫించం కావాలట.... తీసుకురా!" అంటూ కేకేసింది.

సుశీల వచ్చింది.... నెమలి ఫించం లేకుండానే!

"బావగారు ఎనమండుగురు పట్టమహిషుల్ని తెచ్చుకుంటారట. వాళ్ళలో నువ్వెవరివి.... రుక్మిణివా. సత్యభామవా!" అంటూ అడిగింది. అరుణ!


"సత్యభామ, నువ్వు...." అన్నాడు. లక్ష్మీపతి!

"బాగానే వుంది....మీ తగవు...." అంది సుశీల.


**చిత్రకళను అభ్యసించువారికి & డ్రాయింగు టీచర్స్‌కు**

ప్రఖ్యాత చిత్రకారులు శ్రీ కంచర్ల బ్రహ్మయ్యగారిచే రచియించబడిన "Free Hand outline and Model Drawing చిత్రకళను అభ్యసించవలెనను ఆశక్తికలవారు ఈ పుస్తకము ద్వారా సులభ పద్ధతులలో ఉపాధ్యాయునితో నిమిత్తం లేకుండ మంచి చిత్రకళను అభ్యసించవచ్చును. మరియు గవర్నమెంటు నిర్వహించు లోయరు. హైయ్యరు డ్రాయింగు పరీక్షలకు పోవు విద్యార్థులకు ఇది కల్పతరువు. ప్రతి కాలేజీ, హైస్కూలు లైబ్రరీ నందు విధిగా ఉండదగినది. క్రొత్త కూర్పులతో మూడవ ముద్రణ వెలువడినది. మంచి బైండింగ్. ఖరీదు రూ. 30-00 లు వి. పి. దార్జీ రూ 5-00 అదనము అడ్వాన్సుగా రూ. 10-00 ఎం ఓ. చేయవలెను. మిగతా డబ్బుకు వి. పి. పంపెదము. వెంటనే మీ ఆర్డరు పంపవలసిందిగా కోరుతున్నాము.

Mrs. K. BRAHMAIAH, 11/5, First Cross St, United India Colony, Kodambakkam, MADRAS-24



పొన్నూరులో జరిగిన గుంటూరు జిల్లా రచయితల మహాసభలో ప్రసంగిస్తున్న డాక్టర్ లత, డాక్టర్ పరుచూరి రాజారాం, టి. ఎల్. కాంతారావు, లల్లాదేవి

"తగవు కాదోయ్....రుక్మిణీ! మీ చెల్లి అసలు పెళ్ళే చేసుకోదట. వెనకటికి భీష్ముని ప్రతిజ్ఞలా....ఈ అమ్మడుకూడా ఏవైనా ప్రతిజ్ఞలు చేసిందేమో.... కనుక్కో...." అన్నాడు లక్ష్మీపతి!

"ప్రతిజ్ఞ కాదు. కానీ అంతే!" అంది, అరుణ!

"అంతే, ఏమిటి?"

"అందరూ యెందుకు చేసుకుంటారు పెళ్ళి!" సాలోచనగా అంది అరుణ!

"ఎందుకేమిటి? అది లోకన్యాయం.."

"అందరూ....గడ్డి తింటూంటే.... మనమూ తినాలా!"

"గడ్డికీ....నీ పెళ్ళికీ సంబంధమేమిటి సత్యభామా!"

"అలా పిలవొద్దు, నన్ను...." అరుణ చిరాకుపడింది.... "మీ బట్టతలకు సత్యభామ ఒక్కర్తే తక్కువ...."

"పోనీ.... బట్టతలలేనివాడ్ని పెళ్ళి చేసుకో!"

"పెళ్ళి....పెళ్ళి.... అసలెందుకు చేసుకోవాలి పెళ్ళి! పెళ్ళిచేసుకోకుండా ఆడది బతకలేదా? పెళ్ళిచేసుకోకుండా ఏ ఆడదీ తనమానాన తాను జీవితాన్ని నడుపుకోలేదా?" అరుణ తీక్షణంగా అంది....

"నయమే! పెళ్ళిచేసుకోకుండా ఆడది పిల్లల్ని కనలేదా? అని అడగలేదు. థేంక్ గాడ్...." అన్నాడు లక్ష్మీపతి నవ్వుతూ!

"ఛీ.... పెళ్ళికాని పిల్ల దగ్గర అవేం మాటలండీ! మీకు బొత్తిగా సిగ్గులేదు" అంది సుశీల!

"అందుకేగదటోయ్.... మీ చెల్లాయిగార్ని పెళ్ళిచేసేసుకో అని చెప్తున్నాను. ఆవిడని సరే అననుు. రేపీపాటికి వంద మందిని క్యూలో నిలబెట్టేస్తాను.... స్వయంవర సంబరంలా!" అన్నాడు లక్ష్మీపతి అరుణవైపు చూస్తూ!

"ఈ మగాళ్ళని నమ్మకూడదు," అంది అరుణ.

"మేమేం చేశాం.... మేడమ్!"

"పిచ్చివేషాలు ముందు పుట్టి, తరువాత మీరు పుట్టారు. అసలీరోజు ఏమైందో తెలుసా...." అంటూ "బాకీ అబ్బాయి" గురించి టూకీగా చెప్పింది అరుణ.

"ఇదేదో కొత్తరకం ప్రేమలావుంది. ఎప్పుడూ వినలేదీవింత! బావుంది....చాలా బావుంది టెక్నిక్...." లక్ష్మీపతి మెచ్చుకున్నాడు.

"సరే.... మీరే మెచ్చుకోవాలి" అంది అరుణ.

"ఈసారి వెంటబడితే చెప్పు. ముక్కలు విరగ్గొట్టి బాయిలర్‌లో పారేస్తాను" అన్నాడు లక్ష్మీపతి.

"మీరే!" అంటూ ఆశ్చర్యపోయింది సుశీల.

* * *

మర్నాడు ఆదివారం. ఉదయాన్నే బయటకు వెళ్ళిన లక్ష్మీపతి మధ్యాహ్నం ఓ కుర్రాడిని వెంటేసుకొచ్చాడు.

లక్ష్మీపతితో వచ్చిన ఆగంతకుడిని చూసి తెల్లబోయింది అరుణ!

"మా మరదలు....అరుణ...." అంటూ పరిచయం చేశాడు లక్ష్మీపతి!

"నమస్తే...." అన్నాడతను అమాయకత్వం ఉట్టిపడేలా!

"అరుణా! ఇతను సాగర్ అని.... పిడబ్ల్యూడీలో జూనియర్ ఇంజనీరు. నా బెస్ట్ ఫ్రెండు మూర్తిలేడూ.... వాడి తమ్ముడు...." అంటూ అతన్ని అరుణకు పరిచయం చేశాడు లక్ష్మీపతి!

అప్రయత్నంగా 'నమస్తే' అంది అరుణ!

ఆ అబ్బాయి తననసలు గుర్తించనట్లే మాట్లాడుతున్నాడు.

"ఏం చదువుతున్నారు?" అడిగాడు.

"బియస్సీ....ఉమన్స్ కాలేజిలో...." లక్ష్మీపతి చెప్పాడు!

"ఐసీ...." అని తలూపి వూరుకున్నాడు.

"మా అరుణకూడా నీవంటి భావాలేనోయ్! నువ్వు ఆడవాళ్ళను నమ్మనట్లే.. తను మగవారిని నమ్మదు...." అన్నాడు లక్ష్మీపతి!

"వెరీ గుడ్...." అని తలపంకించి... "మనిద్దరి దృక్పథాలు వేరైనా....ఆశయం ఒక్కటే! పెళ్ళి చేసుకుంటే జీవితం అంతా బందిఖానాలే! పైగా.... ఈ రోజుల్లో ప్రేమించుకోవడం ఓ ఫాషనై పోయింది. ఐ హేట్ దిస్! ప్రేమేమిటి.. నాన్సెన్స్! ఓ అమ్మాయి వెంట అబ్బాయి.. అబ్బాయి వెంట అమ్మాయి.... టూ బాడ్!" అన్నాడు సాగర్!

"అదే జరిగిందోయ్.... మా అరుణకూడా! ఎవడో వెంటపడి.. నిన్ను ప్రేమించాను. కానీ నువ్వు నన్ను ప్రేమించలేదు. నీ వెంటపడినందుకు నాకు చాలా ఖర్చయింది. కాబట్టి.. నా బాకీ అయినా తీర్చు. నన్ను ప్రేమించనయినా ప్రేమించు.... అన్నాట్ట...." అని చెప్పాడు లక్ష్మీపతి!

"ఈజిట్...." అని ఆశ్చర్యపోయి. "ఏంచేశారయితే!" అని అడిగాడు సాగర్!

"ఏముంది.... ఈసారి మళ్ళీ కనిపిస్తే. నాకు చెప్పమన్నాను. వాడి కాళ్ళు, చేతులు విరగ్గొట్టేస్తాను...." అన్నాడు లక్ష్మీపతి ఉత్సాహంగా!

"అదే తగినశాస్తి వాడికి. అవసరమైతే చెప్పండి నేనూ వస్తాను. బుర్ర రామకీర్తన పాడించేస్తాను...." అన్నాడు సాగర్ సీరియస్‌గా!

అరుణ తెల్లబోయి వింటూంది....

"ఏం తెలీనివాడిలా ఎలా మాట్లాడుతున్నాడో?"

'బుర్ర రామకీర్తన పాడించేస్తాట్ట.... ఆహా....ఏమి అమాయకత్వం....ఏం నటన....'

"చూడండి.... అరుణాదేవిగారూ! ఈసారి వాడు కనిపించి బాకీ గురించి అడిగితే.... దమ్మిడీ యివ్వకండి. 'గెటౌట్'.... అనండి. అనేసెయ్యండి... మరేం భయంలేదు. నేనున్నాను. వాడి అంతు తేల్చేస్తాము. ఆడపిల్ల వెంటపడి

# నీటి బొమ్మలు

మసక మబ్బుల కాటుక కళ్ళ
సాయంకాలం మెరిసిన
ఎర్రజీర— సంధ్య.
అల్లదిగో చెరువు గట్టు
గట్టున పారిజాతపు చెట్టు;
చెరువు పావంచాలమీద
నడిచిన మనుషుల పాదాల
మట్టి గుర్తులు —
చివరి మెట్టుకింద కలతనీటిలో
ముసిరే చేపల మౌన కోలాహలం.

* * *

వర్షపు జల్లులు
కితకితలు పెడితే నవ్వీనవ్వీ
ఎర్రకాడల తెల్లపూలు రాల్చి.
అలసిపోయి.
చిరునవ్వు ముద్రతో మిగిలింది
పారిజాతపు చెట్టు
చలగాలిలో
వెచ్చటి ఆంతర స్పర్శలాగ
దూరంగా ఎక్కడో
పిల్లల కేరింతలు
కోవెల గంటలు....

* * *

చీకటి చీకటి గదులు.
వాడిన చేమంతి రేకులు.
మెరిసే మెరుపుల్లో
కురిసే నీటి తళుకులు
చిత్తడి వాకిళ్ళు;
చిత్తుజుడి పోకిళ్ళు;
సూరీడు దొరకని దివసాలు
ఉసూరుమనే ఉపవాసాలు.

* * *

పచ్చని పొలాలమధ్య
ఎర్రగా తడిసిన కంకరదారి.
పల్లెకీ పట్నానికీ మధ్య
పయనమైన దారిద్ర్యం —
గోనెపట్టా గూడలో
తడిసి, నాని వణికిపోతూ....

* * *

మెరుపు మెరిసినా
మంట మండదు
ఆకలేసినా
కడుపు నిండదు —
ఎప్పుడూ భావించడానికి
అలవాటుపడ్డ మనస్సు
ఇప్పుడు —
కూలిన పూరిల్లు.

—ఇంద్రగంటి శ్రీకాంత్‌శర్మ

* * *

అప్పుతీర్చమంటాడూ.. ఎంత ధైర్యం!" అంటూ విజిటింగ్ కార్డు తీసియిచ్చి.... "ఇది నా అడ్రసు. అవసరమనుకుంటే సందేహించకండి. వాడి ముక్కు పగల గొట్టేస్తాను. వాడి ముక్కులేని మొహం చూడాలనుంది నాకు...." అన్నాడు సాగర్ ....గంభీరంగా !

అరుణ అవాక్కయింది....

'ఆ ముక్కులేని ముఖం నీదేనోయ్....' అని అరవాలనుకుంది.

'సరే ఈసారి కనిపించు ... నీ ముక్కు నేను చెక్కుతాను....' అనుకుని అప్పటికి ఊరుకుంది.

తరవాత అతను వెళ్ళిపోయాడు.

అప్పటికి సరిగా రెండోరోజు అదే జంక్షన్ దగ్గర కనిపించాడు సాగర్ !

"హలో...." అన్నాడు.

"నా దగ్గర చాకుంది...." అంది, అరుణ !

"ఎందుకట...."

"మీ ముక్కు చెక్కడానికి...."

"ఆ అవసరంలేదు. నా బాకీ తీర్చేయండి. మీ జోలికి రాను...."

"మీరు బాగా నటిస్తారు...."

"థేంక్స్ ! నా బాకీ...."

"గెటౌట్...." అంది.... అందిగాని మాటలో కాఠిన్యం లేదు.

"ప్చ...." అతను జాలిపడ్డాడు. "అనవసరంగా మీ అప్పు పెరిగిపోతూంది. మీ యిష్టం...." అని.... ఆమె కళ్ళలోకి సూటిగా చూసికొంటెగానవ్వి.... 'సీయూ-బై,' అంటూ వెళ్ళిపోయాడు.

ఆ తరువాత ఓ వారం అతని అడ్రసు లేదు.

"ఏమయాడు, నక్షత్రకుడు...." అనుకుంది.

"ఏమయితే నాకేం.... సముద్రంలో దూకనీ !" అనుకుందేగాని.... మనసు నిలకడగా లేదు.

"పాపం...." అన్నాడు, లక్ష్మీపతి.... అప్పుడే వచ్చి !

"ఏమైంది ?"

"పాపం...." అని మళ్ళీ జాలిపడి.... "ఆరోజు మనింటికివచ్చాడే.. అబ్బాయి.. సాగర్.... ప్చ.... పాపం.... దురదృష్టవంతుడు.... ప్చ.... ప్చ...." అన్నాడు లక్ష్మీపతి.

"ఏమైంది.." ఆతృతగా అడిగింది అరుణ !

ఆమె ఆతృత గమనించనట్లు మరీ మరీ జాలిపడ్డాడు లక్ష్మీపతి !

"కుర్రాడు- వృద్ధిలోకి రావలసిన వాడు. ఇంతలోనే ముంచుకురావాలా !"

"ఏమిటి?"

"జ్వరం....పాపం. ప్చ....జ్వరం.... నాల్గురోజుల నుంచి...."

'అమ్మయ్య' అనుకుంది అరుణ. అలా అనుకోగానే నీరసం కూడా వచ్చేసింది.... !ఉత్తి జ్వరమే కదా ! అంతేగా. ఉత్తి జ్వరమే !' అనుకుంది. అలా అనుకోగానే.... ఏదో రిలీఫ్ !

"చూడు.... అరుణా ! పోనీ....ఓసారి వెళ్ళి చూసిరాకూడదూ !" అన్నాడు లక్ష్మీపతి బట్టతల నిమురుకుంటూ !

"నేనా...."

"ఆహ....మరేంలేదు. ఆ రోజు నువ్వా రౌడీ అబ్బాయి గురించి చెప్పినపుడు.... సహాయం చేస్తానని ముందుకు వచ్చాడు కదా ! ఏదో స్నేహ ధర్మం.... అంతే సుమా!" అనిఅరుణవైపు చూసి.... "నీయిష్టమే సుమీ....నీ యిష్టం. అంతే !" అన్నాడు.

తను వెళ్లాలా?

ఎందుకు వెళ్ళాలి....

"ఎందుకు....ఎందుకు...." అని అనుకుంటే.... హృదయంలోనుంచి ఏదో సమాధానం వినిపించినట్లయి, తృళ్ళిపడింది.

"నేను....నేనా....నో,నో.... ఇంపాజిబుల్...." అనుకుంది.

అద్దంలో తన ప్రతిబింబమే నవ్వినట్లనిపించి....ఉలిక్కిపడింది !

ఆ సాయంత్రం కాలేజినుంచి వస్తూంటే.

'పోనీ.... వెళ్దామా....' అనుకోకుండా ఉండలేకపోయింది.




అరుణిమ నృత్య కళాకేంద్ర ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా సినీనటి జమున, సంస్థను ఆశీర్వదించడానికి వచ్చిన ఆర్థికశాఖమంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి, వేదికపై ప్రసంగిస్తున్న రచయిత్రి శ్రీమతి మాదిరెడ్డి సులోచన

'వెళ్ళవే మొద్దూ....ఇంకా బెట్టేమిటి' అంది హృదయం.

'నువ్వు నోరు మూస్తావా....' అని హృదయాన్ని కసురుకుంటే, అది నవ్వి ఊరుకుంది.... 'చూస్తా.... నీ బిగువెంత సేపో' అన్నట్లు !

చివరికి హృదయమే జయించింది.

మంచంమీద నీరసంగా పడుకుని ఉన్నాడు.... సాగర్ !

గడ్డం బాగా మాసింది. బట్టలు నలిగి ఉన్నాయి. పక్కనే టీపాయ్‌మీద ఫ్లాస్కు గ్లూకోజు పాకెట్, థర్మామీటర్ ....ఎట్సెట్రా !

అడుగుల చప్పుడుకు కళ్ళు తెరిచి చూసి....'మీరా....' అన్నట్లు నీరసంగా నవ్వి....

"రండి....కూర్చోండి...." అన్నాడు.

అరుణ వెళ్ళి కూర్చుంది, పక్కనే వున్న కుర్చీలో.... "ఎలా వుంది...." అడిగింది.

"చూస్తున్నారుగా !" అని గట్టిగా మూలిగి.... "బాకీ తీర్చేద్దామని వచ్చారా! వద్దండీ.... వద్దు, మీరు బాకీ తీర్చకండి.. ప్లీజ్...." అన్నాడు అభ్యర్థిస్తున్నట్లు !

"లేదు. నేను బాకీ తీర్చడానికి రాలేదు. నేను బాకీ తీర్చను అంతే !" అంది అరుణ దృఢంగా, తన మాటకిక తిరుగు లేదన్నట్లు !

"నిజం !!"

"ఔను....నిజం ! మీ బాకీ తీర్చను. మీకు ఋణపడిపోతాను. పోతానంతే !"

"నిజంగానా....నిజంగా మీరే అంటున్నారా ఈ మాట...."

"అవును. నేనే అంటున్నాను...."

సాగర్ ఒక్క ఉదుటున హుషారుగా లేచి....ఆమె భుజాలు పట్టుకొని "అరుణా.. అంత అదృష్టమా, నాకు...."అన్నాడు

అతనికళ్ళల్లోని మెరుపు చూస్తుంటే.. ఆమెకు తన నిర్ణయం సరిఅయినదేనని పించింది !

"చెప్పండి. అరుణా.... నాకంత అదృష్టమా...." ఆవేశంగా అన్నాడు సాగర్ !

చిన్నగా నవ్వి.... సిగ్గుపడిన తరువాత ఆమెకు జ్ఞాపకం వచ్చింది.... అతనికి జ్వరమని !

"అయ్యో.... లేవకండి.... మీకసలే జ్వరం...." అంది కంగారుగా !

"జ్వరమా.... ఎవరికి...."

"మీకే.... జ్వరం లేదూ, మీకు...." అరుణ ఆశ్చర్యంగా అడిగింది.

"వాడికి జ్వరమేమిటి.. వాడిముఖం.." అంటూ ప్రక్కగదిలో నుంచి వచ్చాడు. లక్ష్మీపతి బట్టతల నిమురుకుంటూ....

అతని వెనకాలే.... సుశీల !

అరుణ తెల్లబోయింది ఇంకా సాగర్ చేతుల్లోనే వున్న తన చేతులను చూసుకొని సిగ్గుపడిపోయింది.

"సిగ్గుపడకు అమ్మడూ ! మేమేం చూశ్చేదులే !" అని నవ్వి.... ఒరే.... సాగర్...." అంటూ పిలిచాడు లక్ష్మీపతి!

"సార్...."

"నీ నటనకు తరువాత నీకో సన్మాన సభ ఎరేంజ్‌చేసి దండలు వేసాంగాని.... ముందా గడ్డం గీసుకో ! ఇనప రజనులా వుంది ముఖం. మా అరుణ చేతులు అసలే సున్నితం...." అన్నాడు లక్ష్మీపతి.... అరుణవైపు చూసి నవ్వి !

"మోసం....దగా...."అంటూ లేచింది అరుణ.... కోపంగా !

"ఏమిటి మోసం.... ఏది దగా !" లక్ష్మీపతి నింపాదిగా అడిగాడు.

"అదే.... మీరిద్దరూ కలిసి ఆడిన నాటకం...."

"అవును.... నాటకమే ! అడాం నిజమే సో....వాట్ !"

"నన్ను మోసం చేశారు మీరంతా !"

"చేశాం....సో వాట్...."

"ఇది అన్యాయం...." అరుణ గట్టిగా అరిచింది

"అన్యాయమే....సో వాట్...."

అరుణకు కోపంతో నోట మాట రాలేదు.

లక్ష్మీపతి నవ్వాడు. బట్టతలనోసారి నిమురుకుని తృప్తిగా నిట్టూర్చి.... అన్నాడు. "చూడమ్మాయ్ ! ఈ మోసం, దగా, అన్యాయం.... అన్నీ నీ కోసమే ! పాపం ఆ చంటాడ్ని చూడు. నీ కోపం చూసి ఎలా గజగజలాడిపోతున్నాడో ! పెళ్ళామంటే గజగజలాడే మొగుళ్ళెంత మందికి దొరుకుతారు చెప్పు ! మీ అక్కకు నేను, నీకు సాగర్‌గాడూ...! అంతే ! నువ్విలా రంకెలేస్తే....వాడు నిజంగానే మంచానికి అంటుకుపోతాడు."

సాగర్ నెమ్మదిగా ముందుకు వచ్చి అన్నాడు ! "క్షమించండి మీ కోసం.... మీ బావగారి సలహాప్రకారం ఈ నాటకం ఆడాను. ఇదంతా కేవలం మీ కోసం. ప్యార్లీ ఫర్ యు! తరువాత మీ యిష్టం.." అన్నాడు తలొంచుకొని !

సుశీల అరుణ చేయిపట్టుకొని.... మృదువుగా నవ్వింది.

సాగర్ తలెత్తి....అరుణ కండ్లలోనికి చూసి అన్నాడు :

"నా బాకీ చెల్లించనని మాటిచ్చారు. ప్లీజ్.... చెల్లించకండి. చెల్లించరుకదూ. మీరు చెల్లుబడిచేసేస్తే.... చేసేస్తే...." ఆ తరువాత మరి మాట్లాడలేకపోయాడు..

అతని కళ్ళలో తన ప్రతిబింబాన్ని చూస్తూ....తృప్తిగా అలా ఉండిపోయింది అరుణ !